RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 459 | 27 గురువారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

# నేపాల్‌లో జల విలయం..

## - ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ



పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.
బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం.కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

## విజయ్‌లా మన హీరోలు గెలవలేరు..

# కారణం అదే

### : జయప్రకాశ్ నారాయణ



తమిళనాడులో నటుడు విజయ్ సాధించిన అఖండ రాజకీయ విజయం, తెలుగు రాష్ట్రాల్లోని సినీ హీరోలకు సాధ్యం కాదని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ (జేపీ) అభిప్రాయపడ్డారు. ప్రజలు అవినీతి అంతం కావాలని కోరుకుంటారు కానీ, దానికోసం ఉద్యమించడానికి ముందుకు రారని, ఇదే ఇక్కడి ప్రధాన సమస్య అని ఆయన విశ్లేషించారు.
2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ ఊహించని రీతిలో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జేపీ మాట్లాడుతూ "తమిళనాడులో విజయ్ తరహాలో ఇక్కడి సినీ హీరోలకు సాధ్యం కాదు. అవినీతి అంతమవ్వాలని కోరుకుంటారు.. ఉద్యమించడానికి మాత్రం ఎవరూ ముందుకు రారు. జెన్ జీ ఉద్యమించినా 10-15 ఏళ్ల తర్వాతే ఫలితాలు వస్తాయి" అని స్పష్టం చేశారు. రజినీకాంత్, కమల హాసన్ వంటి అగ్ర నటులకు కూడా దక్కని విజయాన్ని విజయ్ సాధించారని ఆయన గుర్తుచేశారు.ప్రస్తుత తరం, ముఖ్యంగా యువత (జెన్-జీ) 'ఒకే ఒక్కడు' సినిమాలో మాదిరిగా తక్షణ అద్భుతాలు జరగాలని ఆశిస్తున్నారని, ఇది ప్రమాదకరమైన ఆలోచనా విధానమని జేపీ హెచ్చరించారు. వ్యవస్థాగత మార్పులు, నిజమైన అభివృద్ధికి చాలా సమయం పడుతుందని, కేవలం ఒక్క వ్యక్తితో రాత్రికి రాత్రే మార్పు సాధ్యం కాదని ఆయన వివరించారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఆలోచనా ధోరణి భిన్నంగా ఉందని, అవినీతి నిర్మూలన జరగాలని బలంగా కోరుకున్నప్పటికీ, దాని కోసం సమష్టిగా, నిబద్ధతతో కూడిన ఉద్యమాలు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. ఈ కారణంగానే, ఇక్కడి సినీ హీరోలు రాజకీయాల్లోకి వచ్చినా విజయ్ స్థాయిలో విజయం సాధించడం కష్టమని జేపీ విశ్లేషించారు.

## నా నియోజకవర్గాన్ని

# మూడు ముక్కలు చేశారు

### : మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మూడు భాగాలు చేశారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. దీంతోపాటు, 22ఏ నిబంధనలపైనా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం అవసరమైతే ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధంగా ఉన్నానని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.తనను నియోజకవర్గ ప్రజలు 70 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలిపించారని, హైదరాబాద్‌లోనే అత్యధిక మెజారిటీ సాధించిన నాయకులలో తాను ఒకడినని మాధవరం కృష్ణారావు గుర్తు చేశారు. తనపై ఏమైనా వ్యక్తిగత కోపం లేదా పగ ఉంటే నేరుగా తన ప్రాణాలు తీయాలని, కానీ తనను నమ్ముకున్న ప్రజలను సతమతం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుత ప్రభుత్వం కూకట్‌పల్లిని హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ పరిధిలోకి విభజించి మూడు ముక్కలు చేసిందని ఆయన మండిపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదనే కక్షతోనే నియోజకవర్గంపై ఈ రకమైన చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే 22ఏ నిషేధిత జాబితా నుంచి స్థానిక కాలనీల భూములను, ఆస్తులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

## మల్లు భట్టివిక్రమార్కతో భేటీ..

### అందుకే కలిశానన్న రాజగోపాల్ రెడ్డి



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన భేటీపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. బుధవారం ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రిని కలిసిన ఆయన, కేవలం నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కేటాయింపులపై చర్చించేందుకే ఈ భేటీ జరిగిందని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి, తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న సీనియర్ నాయకుడినని పేర్కొన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తాను తీవ్రంగా వ్యతిరేకించానని, 2018 ఎన్నికల్లో ఎంతోమంది సీనియర్లు ఓటమి పాలైనప్పటికీ మునుగోడు ప్రజలు తన వెంటే నిలిచారని ఆయన గుర్తుచేశారు. తన వ్యాఖ్యలు పార్టీ బలోపేతం కోసమే తప్ప, ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించేందుకు కాదని స్పష్టం చేశారు. "మాది స్వచ్ఛమైన కాంగ్రెస్ రక్తం. ఎన్నికల సమయంలో కొత్తగా వచ్చిన వారికి టికెట్లు కేటాయించారు. అయితే, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు.మంత్రి కొండా సురేఖకు సంబంధించిన వివాదంపై స్పందిస్తూ, ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పందించారని, క్రమశిక్షణ సంఘం కూడా సంబంధిత వ్యాఖ్యలపై పీసీసీకి నివేదిక సమర్పించిందని తెలిపారు. తనపై విమర్శలు చేసే వారు ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన, తాను ఎల్లప్పుడూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని వెల్లడించారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రాజగోపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## అమెరికాలో మోహన్ భగవత్ పర్యటనను నిలిపివేయడం

# సరికాదని చెప్పాను

### : కేఏ పాల్



ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ అమెరికా పర్యటన ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అమెరికా, కెనడా, బ్రిటన్‌లలో 17 రోజుల పాటు జరగనున్న గ్లోబల్ అవుట్‌రీచ్ పర్యటనలో భాగంగా ఆయన న్యూయార్క్‌కు చేరుకోవడంతో ఈ అంశం దౌత్య, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోహన్ భగవత్ అమెరికా రాకముందే ఆయన వీసాను రద్దు చేయాలంటూ అక్కడి క్రైస్తవ, ముస్లిం, సిక్కు వర్గాల సంస్థలు అమెరికా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయని కేఏ పాల్ తెలిపారు. ఈ నేపథ్యంలో వీసా రద్దు చేసే అధికారం ఉన్న అమెరికా ప్రతినిధి ఒకరు తన అభిప్రాయాన్ని కోరినట్లు వెల్లడించారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో మోహన్ భగవత్ పర్యటనను నిలిపివేయడం సరికాదని, ప్రతి ఒక్కరికీ ఒకే రకమైన భావప్రకటనా స్వేచ్ఛ ఉండాలని తాను అమెరికా నాయకులకు స్పష్టం చేసినట్లు చెప్పారు.మరొకవైపు, ఆగస్టు 29న న్యూయార్క్‌లోని ప్రసిద్ధ మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 'యూనివర్సల్ వన్‌నెస్ సెలబ్రేషన్స్' పేరిట జరగనున్న బృహత్ సభలో మోహన్ భగవత్ ప్రసంగించనున్నారు. అయితే ఈ పర్యటనపై అమెరికాలోని హక్కుల సంఘాల నుంచి నిరసనలు, మద్దతు రెండూ వ్యక్తమవుతుండటంతో ఆయన పర్యటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభ ద్వారా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సోదరభావాన్ని కాపాడుతామని భగవత్ స్పష్టమైన సందేశం ఇవ్వాలని కేఏ పాల్ కోరారు.

## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

### : కొల్లు రవీంద్ర



2019-2024 మధ్య కాలంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనించగా, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి జగన్ రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర ద్రోహం చేశారని ఆయన విమర్శించారు.జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని వెనక్కి నెట్టారని, ఆయన హయాంలో జరిగిన అరాచకాలు, దోపిడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని మండిపడ్డారు. చట్టసభలు, అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరుకాకుండా కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కావడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం గురించి మాట్లాడే జగన్, తన పాలనలో రైతులకు అసలు ఏం మేలు చేశారో చెప్పాలని నిలదీశారు.సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తమ కూటమి ప్రభుత్వానికి, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ... తమ ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.13,500 కోట్లు ఖర్చు చేయగా, జగన్ తన ఐదేళ్ల కాలంలో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.800 కోట్లు మాత్రమే వెచ్చించారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా 'ఎల్‌నినో' ప్రభావం ఉన్నప్పటికీ, ఇలాంటి ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొల్లు రవీంద్ర కొనియాడారు.

## టాలీవుడ్ సీనియర్ నటుడు జీవీ నారాయణ రావు కన్నుమూత



తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత జీవీ నారాయణ రావు (73) బుధవారం సాయంత్రం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ విషాద వార్తను నటి కరాటే కల్యాణి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణా జిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు, బాల్యం నుంచి కళల పట్ల ఆసక్తి పెంచుకున్నారు. భరతనాట్యం, కూచిపూడితో పాటు నటనలోనూ ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. మద్రాస్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన ఆయన, సూపర్ స్టార్ రజనీకాంత్‌కు సహపాఠి. 1976లో దిగ్గజ దర్శకుడు కె. బాలచందర్ తీసిన 'అంతులేని కథ' చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు. విశేషమేమిటంటే, తొలి చిత్రంలోనే తన నటనకు గాను ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డును అందుకుని తన ప్రతిభను చాటుకున్నారు.దాదాపు ఐదు దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రస్థానంలో 100కు పైగా చిత్రాల్లో నటించారు. 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', 'హిట్లర్', 'యముడికి మొగుడు' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలలో ముఖ్యపాత్రలు పోషించారు. నటుడిగానే కాకుండా 'దేవాంతకుడు', 'ఇంటికో రుద్రమ్మ', 'యముడికి మొగుడు' వంటి చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. చిరంజీవి, రజనీకాంత్‌లతో ఆయనకు మంచి స్నేహసంబంధాలు ఉన్నాయి. వెండితెరతో పాటు పలు టీవీ సీరియళ్లలోనూ నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు.జీవీ నారాయణ రావు మృతి పట్ల మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 గురువారం ఆగస్టు 2026

# మాధవన్‌జీ హెల్త్ సిటీలో ఘనంగా 9వ వనమహోత్సవం

## : పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట...



**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 25)**

తెలంగాణ ప్రభుత్వ హరితహారం స్ఫూర్తితో మాధవన్‌జీ ఇంటిగ్రేటెడ్ హెల్త్ సిటీలో 9వ వనమహోత్సవ వేడుకలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. 2018 నుండి ప్రతి ఏడాదీ నిరంతరాయంగా వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ, పచ్చదనం పెంపుదలకు కృషి చేస్తున్న ఏకైక హెల్త్ సిటీగా మాధవన్‌జీ ప్రత్యేక గుర్తింపు పొందింది.
మధ్యాహ్నం 12 గంటలకు ప్రాంగణానికి విచ్చేసిన అటవీ శాఖ అధికారులకు హెల్త్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ పి. తరుణ్, సీఈఓ డాక్టర్ బి. శేషాద్రి, జనరల్ మేనేజర్ కె. గణేష్ పుష్పగుచ్ఛాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం క్యాంపస్ ప్రధాన గ్రౌండ్‌లో మొక్కలు నాటే కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది.
మొక్కలు నాటిన అధికారులు, యాజమాన్యం అటవీ అధికారుల శ్రీకారం: షంషాబాద్ ఎఫ్‌డీవో ఆర్. వెంకటయ్య పండ్ల మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించగా, మంఖాల్ ఎఫ్ఆర్‌వో జె. ప్రభాకర్, డిప్యూటీ ఆర్‌వో కె. రాజేందర్ రెడ్డి వేప, రావి మొక్కలను నాటారు.
యాజమాన్యం & విద్యార్థుల ఉత్సాహం: ఎమ్‌డీ తరుణ్, సీఈఓ శేషాద్రి, డైరెక్టర్ హరిప్రసాద్, నర్సింగ్ ప్రిన్సిపల్స్ స్వాతి, శ్వేత, బి.ఎడ్ ప్రిన్సిపల్ హనుమంతరావు, ఎస్టేట్ మేనేజర్ వెంకన్నలు మొక్కలు నాటి నీళ్లు పోశారు. నర్సింగ్ విద్యార్థినులు స్వయంగా గుంతలు తవ్వి మొక్కలు నాటడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ముఖ్య అతిథుల ప్రసంగం ఆర్. వెంకటయ్య (ఖీణా): "ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం 10 మొక్కలు నాటాలి. ప్రతి మొక్కకు ఒక విద్యార్థి పేరు పెట్టి బాధ్యత అప్పగిస్తే, అవి 100 శాతం పెరుగుతాయి. ఏటా వనమహోత్సవం నిర్వహిస్తున్న మాధవన్‌జీ యాజమాన్యం అభినందనీయం."
పి. తరుణ్ (ఎండీ ): "ఆరోగ్యం అంటే కేవలం ఆసుపత్రే కాదు, పరిశుభ్రమైన పర్యావరణం కూడా. ఇప్పటివరకు మా క్యాంపస్‌లో 5,000 పైగా మొక్కలు నాటి సంరక్షించాం. ఈ ఏడాది మరో 1,000 మొక్కలు నాటడమే మా లక్ష్యం."కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకలో అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అయ్యా సార్లూ.. మా ఊరి రోడ్డు బాగు చేయండి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి, ఆగస్టు 26: "మేము చిన్నారులమని, మాకు ఓటు హక్కు లేదని మా సమస్యలను పట్టించుకోరా? సారు మా ఊరి రోడ్డును బాగు చేసి మా కష్టాలు తీర్చండి సార్లూ.." అంటూ యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామానికి చెందిన స్కూల్ చిన్నారులు అధికారులను వేడుకున్నారు. ధర్మన్నగూడ నుంచి పెత్తుల గ్రామానికి వెళ్లే రహదారి కొంతకాలంగా పూర్తిగా అధ్వానంగా మారిందని, చిన్నారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మన్నగూడ నుంచి పెత్తులకు వెళ్లేందుకు ప్రస్తుతం గ్రామం చుట్టూ తిరిగి సుమారు మూడు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని, అదే పాత రహదారిని బాగు చేస్తే కేవలం ఒక కిలోమీటర్‌లోనే చేరుకోవచ్చని చిన్నారులు తెలిపారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా బస్సు కుదుపులకు గురవుతుదని, ప్రయాణ సమయంలో భయంతో వణికిపోతున్నామని పేర్కొన్నారు.వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరడంతో రహదారి ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొంటోందన్నారు. గతంలో పలుమార్లు గ్రామ పెద్దలు, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని తెలిపారు. ఇకనైనా సార్లు స్పందించి ధర్మన్నగూడపెత్తుల రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి తమ ప్రయాణ కష్టాలను తొలగించాలని చిన్నారులు, కోరుతున్నారు.

# నీట్ పీజీ పరీక్షకు మొయినాబాద్‌లో పటిష్ట భద్రత




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 26:- మొయినాబాద్: నీట్ పీజీ ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ అధికారులు ముందస్తు భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ పరీక్ష నేపథ్యంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలను బుధవారం పోలీసు అధికారులు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మొయినాబాద్ పరిధిలోని గ్లోబల్ ఇంజినీరింగ్ కాలేజ్, వి.జె.ఐ.టి ఇంజినీరింగ్ కాలేజ్, చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లోని సీసీటీవీ కెమెరాల పనితీరు, ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, కేంద్రాల పరిసరాల్లో భద్రత వంటి అంశాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. పరీక్ష సమయంలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అభ్యర్థుల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అనుమానాస్పద కదలికలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ పరిశీలనలో చేవెళ్ల ఏసీపీ బి. కిషన్, మొయినాబాద్ ఎస్‌హెచ్‌ఓ వై. మల్లికార్జున్ రెడ్డితో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహేశ్వరం కోర్టుకు 9వ ఏడిజె కోర్టు

# కేటాయించాలని డిప్యూటీ సీఎంకు వినతి కెఎల్ఆర్

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారిఆగస్టు26:)**

మహేశ్వరం కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శ్రీపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఇ.శివకుమార్,ప్రధాన కార్యదర్శి బి.సుభాష్ చంద్ర రెడ్డి,సీనియర్ న్యాయవాది జి.కొండా రెడ్డి,హరికిషన్ గౌడ్,జి.అశోక్,ఎస్.శ్రీనివాస్ తదితర సీనియర్,జూనియర్ న్యాయవాదులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిశారు.ఈ సందర్భంగా మహేశ్వరం కోర్టుకు 9వ ఏడిజె కోర్టును కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.మహేశ్వరం ప్రాంతంలో న్యాయస్థానానికి సంబంధించిన అవసరాలు,న్యాయవాదులు,కక్షిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.9వ ఏడిజె కోర్టు కేటాయింపుతో మహేశ్వరం పరిధిలోని ప్రజలకు న్యాయ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని,కేసుల పరిష్కార ప్రక్రియ వేగవంతం అవుతుందని న్యాయవాదులు తెలిపారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎంను కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# శుభకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

తేది:26.08.2026భూపాలపల్లి నియోజకవర్గం.
భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు ఈ రోజు భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ శుభకార్యాలల్లో పాల్గొన్ని, నూతన వధూవరులను ఆశీర్వధించి,శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.
వివరాలు:-
1.కరీమాబాద్ వాస్తవ్యులు అరండ్కర్ ఇందిరా -అశోక్ గార్ల కుమారుడు సాయి కృష్ణ గారి వివాహ వేడుకల్లో...
2.టేకుమట్ల మండలం, రాఘవాపూర్ గ్రామ వాస్తవ్యులు బొల్లి సాంబలక్ష్మి -రాజయ్య గార్ల కుమారుడి వివాహ వేడుకల్లో
3.రామకిష్టాపూర్ (వి) గ్రామ వాస్తవ్యులు నలివేల వనజ - నాగరాజు గార్ల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# డెంగ్యూ అనుమానిత బాలిక మృతి

## - వనపర్తి లో కొనసాగుతున్న హై అలర్ట్



**హైదరాబాద్ ఎస్టేట్ లక్ష్మీ నారాయణ వనపర్తి జిల్లా ప్రతినిధి**

అనుమానిత లక్షణాలతో హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎనిమిదేళ్ల బాలిక మృతి చెందడంతో వనపర్తి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు రంగంలోకి దిగారు. డాక్టర్ భాస్కర్ నాయక్ బుధవారం గాంధీనగర్ ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు 18, 19, 20 వార్డులలో ఆరోగ్య శాఖ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇళ్లలో పైరిత్రం స్ప్రే చేయడంతో పాటు నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా లను గుర్తించి నిర్మూలించారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలు ఉన్న వ్యక్తుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల కోసం తెలంగాణ డయాగ్నొస్టిక్ వనపర్తి కి పంపించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు ఫీవర్ సర్వే కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్ల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వృద్ధికి అవకాశం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం, ఇతర అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగ్రాం ఆఫీసర్ వంశీకృష్ణ తోపాటు పలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాల్లో విష్ణువర్ధన్ రెడ్డి..



**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి అల్లుడు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి గారు బుధవారం హనుమకొండ పలు వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.సుబేదారి ప్రాంతంలో RooserX The Arabian Fusion గ్రాండ్ ఓపెనింగ్‌తో పాటు, వరంగల్‌లో తొలిసారిగా ప్రారంభమైన GKR Entertainments Fashion Ê Film Academyను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, వారి వ్యాపారాలు విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మహేశ్వరం

# అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కేఎల్ఆర్

### పలు వివాహాలు, నూతనం గృహప్రవేశాలకు హాజరు, పలువురు కుటుంబాలకు పరామర్శ





**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 26)**

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) మాట్లాడుతూ.... ఎంతో ఆనందకరమైన రోజు. రెండు కుటుంబాలను ఒకటిగా కలుపుతూ, ఇద్దరు మనసులను జీవితాంతం ఒకే బంధంలోకి తీసుకువచ్చే పవిత్రమైన వివాహ వేడుకకు మనమంతా సాక్షులుగా నిలుస్తామని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. నూతన వధూవరులు అన్యోన్యంగా ఉండాలని ఆకాంక్షించారు.
రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం మాసాని గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్తయ్య ఇంట్లో జరిగిన వివాహానికి కె ఎల్ ఆర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మీర్ ఖాన్ పేటకు చెందిన మదనపాల్ రెడ్డి అన్న కూతురు వివాహం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే సత్యనారాయణ నూతన గృహప్రవేశం కు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మంకల్ గ్రామంలో పార్టీ కార్యకర్త బీ ఎల్ వో సుధాకర్ మృతి చెందడశీ తో ఆయన కుటుంబాన్ని కే ఎల్ ఆర్ పమర్శించారు. ఆయన కుటుంబానికి కొంత ఆర్థిక సంబంధించారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లుమంజూరు, పిల్లల చదువులు చదివిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చంపాపేట్ లో సురేష్ రెడ్డి సంబంధించిన దశదినకర్మలో పాల్గొని నివాళులు అర్పించారు. అలాగే మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగల యాదయ్య మాతృమూర్తి అనారోగ్యంతో ఆయన కుటుంబాన్ని పమర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# జర్నలిస్టుల ఆపద్బాంధవుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ

## -- జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్

**మెదక్,ఆగస్టు 26(హైద్రాబాద్ ఎస్టేట్):**



అందోల్ నియోజకవర్గ సీనియర్ పాత్రికేయులు అల్లాదుర్గం మండల కేంద్రానికి చెందిన భూమయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో అనారోగ్యానికి గురయ్యారు.ఈవిషయాన్ని సీనియర్ జర్నలిస్ట్ మునిపల్లి యాదగిరి మంత్రి దృష్టికి ఫొన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో అప్పటికప్పుడే స్పందించి హాస్పిటల్ కు చేరుకొని మెరుగైన వైద్య చికిత్స కోసం ఆస్పత్రి డాక్టర్ తో మాట్లాడారు.నాకు అత్యంత సన్నిహితుడు మెరుగైన వైద్యం చేయాలని సూచించారు. ఆస్పత్రిలో సీనియర్ పాత్రికేయులు భూమయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ,నేనున్నానని మంత్రి దామోదర్ రాజనర్సింహ భరోసానిచ్చారు.మెరుగైన వైద్యం చేయించిన మంత్రి దామోదర్ కు ఆందోల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి అల్లాదుర్గం భూమయ్య మెరుగైన వైద్య సేవలు అందడంతో ప్రస్తుతం కోలుకొంటున్నారని విషయం మంత్రికి తెలియజేయడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మళ్లీ యధావిధి స్థానానికి రావాలన్నారు.మంత్రి చేసిన సహాయ,సహకారాలు వెలకట్టలేనివని యాదగిరి అన్నారు.మంత్రి సేవలు ఆందోల్ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యులు మునిపల్లి యాదగిరి హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి గారి మాతృమూర్తి కాసు శేషమ్మ గారికి సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే KR నాగరాజు గారు...

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**



మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాసు వెంగళరెడ్డి సతీమణి మరియు మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తల్లి, అలాగే వైయస్సార్సీపీ నేత కాసు మహేష్ రెడ్డి నాయనమ్మ కాసు శేషమ్మ గారు ఇటీవల మరణించగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు హైదరాబాదులోని జెఆర్సి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శేషమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం సీఎం గారితో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

తేది:26.08.2026 భూపాలపల్లి నియోజకవర్గం.

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు ఈ రోజు భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ శుభకార్యాలల్లో పాల్గొన్ని, నూతన వధూవరులను ఆశీర్వధించి,శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.

వివరాలు:-

1.కరీమాబాద్ వాస్తవ్యులు అరండ్కర్ ఇందిరా -అశోక్ గార్ల కుమారుడు సాయి కృష్ణ గారి వివాహ వేడుకల్లో...

2.టేకుమట్ల మండలం, రాఘవాపూర్ గ్రామ వాస్తవ్యులు బొల్లి సాంబలక్ష్మి -రాజయ్య గార్ల కుమారుడి వివాహ వేడుకల్లో

3.రామకిష్టాపూర్ (వి) గ్రామ వాస్తవ్యులు నలివేల వనజ - నాగరాజు గార్ల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )



మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు చేయుటకై మద్దిరాల మండలముకు బచ్చలకూరి ప్రసాద్ మాదిగ మరియు కుటుంబరావు మాదిగలను మద్దిరాల మండలం ఇన్చార్జిలుగా నియమించిన విషయం తెలిసినదే చిన్ననేమిల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా గ్రామంలో జాతి బిడ్డల అందరి సమక్షంలో సుంచు మధు అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగినదిఅదేవిధంగా కుంటపల్లి గ్రామ అధ్యక్షునిగా అజయ్ ముకుందాపురం గ్రామ అధ్యక్షుడిగా మీసాల కృష్ణ, పోలుమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొమ్ము వెంకన్నను ఏకగ్రీవం ఎన్నుకున్నట్లు వారు తెలిపారు అనంతరం ఆయనకు సహకరించిన కుల పెద్దలకు మరియు బంధు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# టీ వై జె ఎఫ్ సెంట్రల్ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఏడ సుజాత కి శుభాకాంక్షలు తెలియజేసిన అయిల్ల నర్సింహా గౌడ్

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 26**

మహాన్ న్యూస్ సి ఈ ఓ ఏడ సుజాత ని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్) సెంటర్ కమిటీ అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేసిన మహాన్ న్యూస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్. ఏడ సుజాత గారిని నియమించిన పీవీ ప్రభాకర్ రావు గారికి గౌరవనీయులైన టీ వై జె ఎఫ్ చాంబర్ చైర్మన్ ఎక్స్ ప్రైమ్ మినిస్టర్ శ్రీవి నరసింహారావు గారి తనయుడు పివి ప్రభాకర్ రావు గారికి తనుగుల జితేందర్ రావు కి ధన్యవాదములు తెలియజేసారు. మహా న్యూస్ సీఈఓ ఏడా సుజాత గారిని సెంట్రల్ కమిటీ అధ్యక్షురాలుగా నియమించటం జరిగింది సెంట్రల్ కమిటీ అధ్యక్షురాలుగా నియమించినందుకు వారి యొక్క అభిమానులు మరియు రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెట్స్ రంగారెడ్డి జిల్లా ఆల్ ప్రెసిడెంట్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అండ్ మీడియా



ప్రతినిధులు అభిమానులు సోదరీ సోదరీమణులు అందరం కూడా వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము

# ABC ఫ్యామిలీ సెలూన్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు

**హనుమకొండ తేది:26-08-2026**

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

బాలసముద్రంలోని ఛాదీజ ఫ్యామిలీ సెలూన్ నూతన బ్రాంచ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సెలూన్‌ను సందర్శించిన ఎంపీ డా. కడియం కావ్య గారు నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్‌లను అభినందించారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారు మీడియాతో మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన ఛాదీజ ఫ్యామిలీ సెలూన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ



సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ బ్రాంచ్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

స్థానికంగా నూతన వ్యాపారాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు తెలిపారు. ఛాదీజ ఫ్యామిలీ సెలూన్ నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్ మరింత అభివృద్ధి సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సెలూన్ సిబ్బంది, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పండగల వేల దీక్షకు తాత్కాలిక విరామం

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 26:-**

ఇబ్రహీంపట్నం: మండలంలోని దండుమైలారం గ్రామంలో గ్రామకంఠం భూముల పరిరక్షణ, కబ్జాల నుంచి భూములను విముక్తి చేసి పేదలకు అందించాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు తాత్కాలిక విరామం ప్రకటించారు. సర్పంచ్ ఈదులకంటి నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు చేపట్టిన ఈ దీక్షలు 32 రోజులుగా కొనసాగుతున్నాయి. వరుస పండగల నేపథ్యంలో మూడు రోజుల పాటు దీక్షలను వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామకంఠం భూముల సమస్య పూర్తిగా పరిష్కారమై, కబ్జాదారుల నుంచి భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అందించే వరకు తమ పోరాటం ఆగదని నరేష్‌గౌడ్ స్పష్టం చేశారు. 32 రోజులుగా దీక్షలు కొనసాగుతున్నప్పటికీ జిల్లా కలెక్టర్ గ్రామాన్ని లేదా దీక్షా శిబిరాన్ని సందర్శించకపోవడం బాధాకరమన్నారు.అధికారులు ఇటీవల నిర్వహించిన సర్వేలో మిగులు భూమి ఉన్నట్లు గుర్తించినప్పటికీ, పూర్తి స్థాయిలో భూముల వివరాలు తేల్చేందుకు కొంతమంది భూ యజమానులకు నోటీసులు ఇచ్చి మరోసారి సర్వే నిర్వహిస్తామని చెప్పి వెళ్లారని తెలిపారు. సమస్య పరిష్కారంలో జాప్యాన్ని నిరసిస్తూ వచ్చే నెల 2న వందలాది మందితో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. బడుగు



బలహీన వర్గాల పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ తమ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై ఉక్కుపాదం పట్నం సీఐ మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 26:-**

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ ఆధీనంలోని స్థలాలను అనధికారికంగా వినియోగిస్తూ మట్టి తవ్వి తరలించే చర్యలను సహించేది లేదని ఇబ్రహీంపట్నం సీఐ మద్ది మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ సునీతారెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే పనులకు పాల్పడితే బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. సీతారాంపేట్ గ్రామ పరిధిలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మట్టి వెలికితీస్తున్నారన్న సమాచారం అందడంతో పోలీసు, రెవెన్యూ సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మట్టి తవ్వకానికి ఉపయోగిస్తున్న ఇటాచి యంత్రాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న వ్యక్తులపై క్రైమ్ నంబర్ 588/2026 కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. భారతీయ న్యాయ సంహితలోని 303(2), 329(3) సెక్షన్ల ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల నుంచి అనుమతులు లేకుండా మట్టిని వెలికితీయడం, ఇతర ప్రాంతాలకు తరలించడం పూర్తిగా నిషేధమని అధికారులు పేర్కొన్నారు. యంత్రాలను పట్టుకోవడంతోపాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పునరావృతంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపై మరింత కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో తనిఖీలు కొనసాగిస్తాయని తెలిపారు. ఎక్కడైనా అనధికారిక మట్టి తవ్వకాలు, తరలింపులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# నీట్ పీజీ పరీక్షకు పటిష్ట భద్రత

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 26:-**

ఇబ్రహీంపట్నం: ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చక్ర కాలేజీ టీసీఎస్ ఐఓఎన్ డిజిటల్ పరీక్షా కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ రాజు, ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు.

పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును అధికారులు తనిఖీ చేశారు. పరీక్షార్థుల రాకపోకలకు అనుగుణంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, వాహనాల నిలిపివేతకు కేటాయించిన ప్రాంతాలు, కేంద్రం వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్ష సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పరీక్షార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని, వారి తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని



సూచించారు. నీట్ పీజీ పరీక్ష సజావుగా జరిగేలా ఇబ్రహీంపట్నం పోలీసులు అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు.

RNI No Tel /2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# కస్టమర్లకు నాణ్యమైన, రుచికరమైన భోజనము అందిస్తాం

## - నూతనంగా ఐ గ్రాండ్ మెస్ ప్రారంభం



**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

నిర్వాహకులు మహమ్మద్ ఇలియాస్ హనుమకొండ అదాలత్ సర్కిల్ నుండి సర్క్యూట్ గెస్ట్ హౌస్ కి వెళ్లే రోడ్డులో నిర్వాహకులు మహమ్మద్ ఇలియాస్ నూతనంగా ఏర్పాటుచేసిన ఐ గ్రాండ్ మెస్ హోటల్ ను రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు.
ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ ఐ గ్రాండ్ మెస్ హోటల్ విజయవంతంగా నిర్వహించబడాలని,అధిక లాభాలు ఆర్జించి కస్టమర్లకు మెరుగైన, నాణ్యమైన,రుచికరమైన, శుచికరమైన ఇంటిలో ఉండే భోజనం లాగా అందించాలని తమ లక్ష్యమని అన్నారు.
అంతేకాకుండా నగర ప్రజలకు ఇష్టమైన పలురాకాల వంటకాలతో పాటు చికెన్, మటన్ బిర్యానీలు, పలు వెరైటీలు ఉంటాయని, పలు శుభకార్యాలకు ఆర్డర్లపై సప్లై చేస్తామని, కాబట్టి ట్రైసిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్కసారి మా ఐ గ్రాండ్ మెస్ హోటల్లో భోజనం చేస్తే మళ్లీమళ్లీ వచ్చే విధంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత డాక్టర్ అల్లేటి శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ ఎస్టేట్స్** యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూర్ మండల కేంద్రంలోని లక్ష్మీదేవి కాలువ గ్రామానికి చెందిన పొన్నాల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ అల్లేటి శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు మృతుడి కుటుంబానికి రూపాయలు 10000 ఆర్థిక సహాయం అందజేశారు భవిష్యత్తులో కూడా కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్కేల నుంచి నార్సింగి రోడ్డుతో ప్రజల అవస్థలు..

## దారిపొడవునా గుంతలే.. ప్రయాణం సాగేదెలా..?



**మెదక్,ఆగస్టు26 (హైద్రాబాద్ ఎస్టేట్):**

మెదక్ జిల్లా,పాపన్నపేట మండలం, పెద్దశంకరంపేట్ (ఎ) టేక్మాల్ మండలం ఎల్లుపేట,ఎల్లుగొండ, అర్కేల,దాక్య తండా, గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారిపొడవునా ఏర్పడిన గుంతలు,రోడ్డుపై కనిపిస్తున్న గుంతలతో వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితి నెలకొంది.ఏళ్లుగా ఈ రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్సు,ఇతర వాహనాలు కూడా ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.
ప్రభుత్వాలు మారుతున్నా,ప్రజల అవస్థలు తీరడం లేదు.
నార్సింగి రహదారి
సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు రహదారి పరిస్థితిని పరిశీలించి,వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మిలాద్ ఉన్ నబీ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులతో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కిరి శ్రీకాంత్



**( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 26:)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పుట్టినరోజు వేడుకలలో చిన్ననాటి స్నేహితులతో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కిరి శ్రీకాంత్ పాల్గొని మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పుట్టినరోజు సందర్భంగా పెద్దపులినాగారం గ్రామ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవాలని కోరుకున్నారు

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాచీ= స్పోర్ట్స్ అకాడమీ మరియు ఆగో మోర్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ మరియు ఎలిగేడు మండల కేంద్రంలో మెడ్ ప్లస్ ఫార్మసీని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు...
ఎలిగేడు మండల ఆడబిడ్డలు రాఖీ పండగను పురస్కరించుకొని ముందస్తుగా రాఖీలు కట్టడం జరిగింది...
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్,



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు సింగిల్ విండో చైర్మన్లు మరియు సర్పంచులు,



ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# చేనేత కార్మికులు చేనేత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోండి

## : పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు



**మెదక్,ఆగస్టు26(హైద్రాబాద్ ఎస్టేట్):**
మెదక్ జిల్లాలోని ఆయా మండల పరిధిలో ఉన్నటువంటి 50 సంవత్సరాలు నిండిన పద్మశాలీలు పింఛను కోసం ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు రాని వారి పేర్లు మీయొక్క ఆధార్ కార్డు నామిని, ఆధార్ కార్డు,రేషన్ కార్డు జత చేసి చేసి మీమీ మండల,గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులకు చేరే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. చేనేత పింఛన్ వ్యవస్థను మనందరికీ అందే విధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాట్ రాజకుమార్ మన సంఖ్యను నిరూపించు కోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారని సూచించారు.

# శేషమ్మకు సీఎం రేవంత్ ఘన నివాళి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి, ఆగస్టు 26:**

హైదరాబాద్: మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి మాతృమూర్తి శ్రీమతి శేషమ్మ దశదిన కర్మ కార్యక్రమం బుధవారం జూబ్లీహిల్స్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరై శేషమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేషమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శేషమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ం
ఆమె జీవితాన్ని, కుటుంబం పట్ల ఆమె చూపిన ఆప్యాయతను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శేషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



ముఖ్యమంత్రితో కలిసి కార్యక్రమంలో పాల్గొని శేషమ్మకు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబం సమాజంలో అందించిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు కోటం రెడ్డి వినయ్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, రాజేష్, నాగరాజ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, చరణ్ కౌశిక్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేషమ్మ స్మృతులను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

# బిజెపి లేబర్‌సెల్ కో కన్వీనర్ గా రాజేష్



**హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) కొత్తగూడెం,**
భారతీయ జనతా పార్టీ లేబర్ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో కన్వీనర్‌గా సబ్బని రాజేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు లేబర్ సెల్ రాష్ట్ర చైర్మన్ అందె శ్రీనివాస్ ఈ నెల 23న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రాజేష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తానన్నారు. నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు రాజేష్‌కుమార్‌ను అభినందించారు.

# అమరావతి అసెంబ్లీ భవన నిర్మాణంపై ఉన్నతస్థాయి సమీక్ష ..

## అధికారులకు స్పీకర్ కీలక ఆదేశాలు



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శాసనసభ భవన నిర్మాణాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో భవన నిర్మాణ ప్రణాళికలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పి. నారాయణ, నాదెండ్ల మనోహర్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ సహా ఉన్నతాధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. ఐకానిక్ భవనాల రూపకల్పన బాధ్యత వహించిన ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ 'నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్' ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొని డిజైన్లను వివరించారు. ఇంటీరియర్ డిజైన్, సభ్యుల సీటింగ్ సామర్థ్యం, అత్యాధునిక డిజిటల్ సాంకేతికత, భద్రతా వ్యవస్థలు, పార్కింగ్, సందర్శకుల సౌకర్యాలపై ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం పెరగనున్న సభ్యుల సంఖ్యకు అనుగుణంగా 265 మంది ఎమ్మెల్యేలు, 110 మంది ఎమ్మెల్సీలు కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు చేయనున్నారు. ఉభయ సభల సంయుక్త సమావేశాల నిర్వహణ కోసం విశాలమైన సెంట్రల్ హాల్‌తో పాటు, సందర్శకులకు అసెంబ్లీ విశిష్టతను వివరించేలా 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, భవనం వద్ద అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సౌకర్యం కల్పించి, దానిపై ఆహ్లాదకరమైన ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయనున్నారు. సమీక్ష అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# వైసీపీలో బీసీ నేతలు బానిసల్లా బతికారు

## : చింతకాయల విజయ్



బీసీల జీవితాలతో జగన్ చెలగాటం ఆడారని, వారిని రాజకీయంగా వాడుకుని మోసం చేసిన వైసీపీని రాష్ట్రం నుంచి తుడిచిపెట్టడం ఖాయమని టీడీపీ రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాజకీయంగా చరమగీతం పాడేందుకు రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) ప్రజలందరూ ఏకమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతోనే బీసీ అంటే 'వెనుకబడిన వర్గం' కాదని, సమాజానికి 'వెన్నుముక వర్గం' (బ్యాక్‌బోన్ క్లాస్) అనే గుర్తింపు వచ్చిందని విజయ్ తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలను 'బెస్ట్ క్లాస్'గా తీర్చిదిద్దుతోందని ఆయన కొనియాడారు. గత వైసీపీ పాలనలో బీసీ రిజర్వేషన్లను తగ్గించడం వల్ల సుమారు 16 వేల మంది బీసీలు తమ రాజకీయ అవకాశాలను కోల్పోయారని విజయ్ ఆరోపించారు. ఆ ఐదేళ్ల కాలంలో బీసీలపై దాడులు చేయడమే కాకుండా, టీడీపీకి చెందిన బీసీ నేతలపై అక్రమ కేసులు బనాయించి వేధించారని విమర్శించారు. వైసీపీలో ఉన్న బీసీ నాయకులు ఆత్మగౌరవం లేకుండా బానిసల్లా బతికారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి, బీసీలకు విడదీయరాని అనుబంధం ఉందని, పేదలు, బలహీన వర్గాలు టీడీపీని తమ సొంత పార్టీగా గర్వంగా భావిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను కాపాడండి.. వైసీపీ డ్రామాలను నమ్మొద్దు: లోకేశ్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు సమష్టిగా పనిచేయాలని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, గౌరవం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్ మండలం నల్లంపల్లిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కార్యకర్తలే పార్టీకి బలం.. మీ ఫీడ్‌బ్యాక్‌కు విలువ

"ఈ రోజు మేము మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా మీ ముందు నిలబడ్డామంటే దానికి కారణం కార్యకర్తల త్యాగాలు, శ్రమే. ముఖ్యంగా 2019-24 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వ దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులను ఎదుర్కొని కూడా పసుపు జెండాను దించకుండా పోరాడిన మీరే పార్టీకి అసలైన బలం. అందుకే టీడీపీలో కార్యకర్తే అధినేత" అని లోకేశ్ అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో ఏ పార్టీ చేయని విధంగా బీమా సౌకర్యం కల్పించి, ఇప్పటివరకు రూ.160 కోట్లు ఖర్చు చేశామన్నారు.

యువగళం పాదయాత్రలో కార్యకర్తలు కోరినట్లే, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు 'మైటీడీపీ' యాప్‌ను తీసుకొచ్చామని తెలిపారు. "మీరు పాల్గొనే ప్రతి కార్యక్రమం, మీరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ నేరుగా మాకు చేరుతుంది. కొత్త పెన్షన్లు, ఇళ్ల మంజూరు వంటివి కార్యకర్తల ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్నాం. కష్టపడే కార్యకర్తను మేమే వెతుక్కుంటూ వస్తాం. ఎక్కడైనా సమస్య పరిష్కారం కాకపోతే, మీకు అండగా నేనుంటాను" అని హామీ ఇచ్చారు.

అనంతపురం అభివృద్ధి నా బాధ్యత

ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీకి కంచుకోట అని, తమ కుటుంబాన్ని ఎల్లప్పుడూ ఆదరించిందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఎన్టీఆర్‌ను, హరిమామను, మా బాల మావయ్యను గెలిపించిన గడ్డ ఇది. ఈ అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను. అనంతపురం జిల్లా అభివృద్ధి నా బాధ్యత" అని స్పష్టం చేశారు. సోలార్, విండ్ ఎనర్జీ, ఫైటర్ జెట్ తయారీ సంస్థ వంటి పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉరవకొండలో తయారయ్యే విండ్‌మిల్‌పై 'మేడ్ ఇన్ ఉరవకొండ' అని మంత్రి కేశవ్ సంకల్పం పెట్టుకున్నారని, ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల అభివృద్ధికి పోటీ పడాలని సూచించారు. ఈ సందర్భంగా, కనేకల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

గొడ్డలి పార్టీవి డ్రామాలే.. అసెంబ్లీకి రా జగన్!

వైసీపీపై లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "గొడ్డలి పార్టీతో మనం రాజకీయంగా పోరాడుతున్నాం. సొంత బాబాయ్‌ని హత్య చేసి, ఆ నిందను ఇతరులపై వేయడం వారి నైజం. కోడికత్తి, గులకరాయి డ్రామాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఇప్పుడు లిక్కర్ స్కామ్‌లో వారి మాజీ మంత్రిని ఈడీ అరెస్ట్ చేస్తే, దానికి కూడా మమ్మల్ని నిందిస్తున్నారు" అని ఎద్దేవా చేశారు.

ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌కు ఆయన సవాల్ విసిరారు. "డీఎస్సీ, ఏపీపీఎస్సీకి తేడా తెలియని జగన్, డీఎస్సీపై చర్చకు సిద్ధమా? టైమ్, డేట్, లొకేషన్ నువ్వే ఫిక్స్ చెయ్. ప్రెస్‌మీట్లు కాదు, దమ్ముంటే అసెంబ్లీకి రా. పులివెందుల ప్రజలు నిన్ను గెలిపించింది వారి సమస్యలు సభలో ప్రస్తావించడానికే. కానీ రెండేళ్లలో ఒక్కసారి ప్రమాణ స్వీకారానికి వచ్చి వెళ్లిపోయావు. పులివెందుల ప్రజల కోసమైనా అసెంబ్లీకి రా" అని లోకేశ్ సవాలు చేశారు.

కూటమి ఐక్యతను కాపాడాలి
కూటమిలో చిచ్చు పెట్టేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. "జనసేన, బీజేపీ పేరుతో టీడీపీని తిడుతూ సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెడుతున్నారు. వాటిని నమ్మి ఆవేశపడొద్దు. మనమంతా ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుంది" అని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా, సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామని, ఇప్పటికే 16 వేల టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### - వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,
### - హెవీ వెహికల్స్ సిటీ బయట పార్క్ చేయాలి,
### - రహదారులపై ఎడ్జ్ లైన్స్ స్పష్టంగా కనిపించాలి,

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్లు, భవనా లు శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించా రు. కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియ మాలను పాటించాలన్నారు. ప్రైవేట్ బ స్సులు, టాక్సీ వాహనాలు రోడ్ల పక్కన నిలిపి ఉంచడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, రంగలీలా మైదానం, హయాగ్రీవాచారి మైదానంలో నిలిపేవిధంగా మున్సిపల్, కుడాఅధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రహదారులపై లైన్ మార్కింగ్ స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలన్నారు. వాహ నాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయకుం డా నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదా ల నివారణకు రంబుల్ బల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రహదారు లపై విద్యుద్దీపాలు వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు బాధితుల ప్రాణా లను కాపాడే ప్రయత్నంలో సమీప ఆసు పత్రులను గుర్తించి అక్కడికి తరలించేవిధంగా అత్యవసర వాహనాల డ్రైవర్లకు, బ్లూకోల్ట్స్ సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాలనివారణకు చర్యలు చేపట్టాల న్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హసన్ పర్తి చెరువు కట్ట డివైడర్లు ఏర్పాటు చేయాలని, పోతన నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



-హణ హెవీ వేహికిల్స్ ను సిటీ కి దూరంగా పార్కు చేసే ప్రదేశాలను అధికారులు గుర్తించాలన్నారు. నగరం లో ఫుట్ పాత్ లను ఆక్రమించడంతో పాదాచారులకి ఇబ్బందులు తలెత్తుతు న్నాయని, స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు కు స్థలాలను పరిశీలిం చాలని సూచించారు. స్ట్రీట్ వెండింగ్ జోన్లలోనే విక్రయాలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. గణపతి విగ్రహాలు ప్రధాన రహదారుల పక్కన కాకుండా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఖాళీ మైదానంలో క్రయ విక్రయాలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్. రవి, శేషాద్రి, బల్దియా కమిషనర్ వెంక న్న, జాతీయ రహదారుల శాఖవరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బీ ఎస్వెచ్ ఈఈ కిరణ్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ, జాతీయ రహదా రులు, రవాణా, పోలీస్, విద్యుత్, మున్సి పల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారానికి అవకాశం

### - వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ,
### - సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్,

వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో న్యాయ సేవాధికార సంస్థ ఛైర్పర్సన్ మరియు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 12న శనివారం వరంగల్ జిల్లా కోర్టు మరియు నర్సంపేట కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.
జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీపడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, వివాహ మరియు కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్, చెక్ బౌన్స్, విద్యుత్, చిట్ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరం, ట్రాఫిక్ ఈ-చలాన్లు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర రాజీపడదగిన కేసులను పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలత్లో అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో ముందుగానే తెలియజేసి, తమ న్యాయవాదులతో కలిసి నేరుగా హాజరై పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి




చేశారు. జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయడానికి ఇప్పటికే పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, బ్యాంకులు మరియు చిట్ఫండ్ సంస్థల మేనేజర్లతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి, అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
వరంగల్ జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు గుర్తించిన రాజీపడదగిన పెండింగ్ కేసులకు సంబంధించి మొత్తం 2,410 మంది కక్షిదారులకు నోటీసులు జారీ చేసి, రాజీ మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వీటిలో 2,097 క్రిమినల్ కేసులు, 188 మోటార్ ఆక్సిడెంట్ కేసులు, 125 ఇతర సివిల్ కేసులు ఉన్నట్లు వివరించారు. 1,120 బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కారానికి గుర్తించినట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్కు ముందు ఈనెల 24 నుండి సెప్టెంబర్, 11వ తేదీ వరకు మూడు బెంచీలతో ప్రీ-లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీపడదగిన కేసుల కక్షిదారులు తమకు అనుకూలమైన సమయంలో హాజరై, సాయంత్రం 5.00గంటలలోపు కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ న్యాయవాదులతో కలిసి హాజరై రాజీపడదగిన కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా విజ్ఞప్తి చేసారు. ఈ మీడియా సమావేశంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి. పూజ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ద్వారా తల్లులను లోబరుచుకునే కొత్త రకం జిహాద్ ఇది

### : జనసేన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సంచలన ప్రెస్ మీట్

ప్రశాంతతకు మారుపేరైన కాకినాడ నగరంలో జరిగిన ఒక దారుణ ఘటన యావత్ రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సాదిక్ అనే వ్యక్తి పెట్టిన చిత్రహింసలు, వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్ తట్టుకోలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యకు పాల్పడగా, వారిలో 13 ఏళ్ల బాలుడు రియాన్ష్ మాత్రం అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కళ్లెదుటే తన కుటుంబం మొత్తం జలసమాధి అవుతున్న దృశ్యాన్ని చూసిన ఆ చిన్నారి చెప్పిన వాస్తవాలు గుండెలు పిండేస్తున్నాయి. ఈ ఘటన వెనుక ఉన్న ఘోరమైన కుట్రను, నిందితుడి పైశాచికత్వాన్ని జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మీడియా ముందు ఆ బాలుడితో సహా హాజరై వివరించారు.కాకినాడకు చెందిన ప్రముఖ మానేపల్లి జువెలర్స్ కుటుంబానికి చెందిన జగదీశ్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగిని అయిన ఆయన భార్య, ఆమె తల్లిదండ్రులు.. ఈ నలుగురి మృతికి సాదిక్ అనే వ్యక్తి కారణమని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తీవ్రంగా ఆరోపించారు. వారి కుమారుడైన రియాన్ష్ ప్రాణాలతో బయటపడి అసలు నిజాలను వెల్లడించాడని తెలిపారు. రియాన్ష్ కథనం ప్రకారం, షూటింగ్ కోచ్ అయిన సాదిక్.. మొదట తండ్రి జగదీశ్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్నాడు. ముంబై, కెనడా నుంచి ప్రమాదకర రసాయనాలు తెప్పించి, వాటిని ప్రోటీన్ షేక్‌లలో, ఆహారంలో కలిపి ఇచ్చి నెమ్మదిగా ఆయన్ను అనారోగ్యం పాలు చేసి, చివరికి ప్రాణాలు తీశాడని బాలుడు తెలిపాడు. ఈ విషయాన్ని చనిపోయే ముందు తల్లి రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని ఎంపీ వెల్లడించారు.ఆమె భర్త మరణం తర్వాత, సాదిక్ తన నిజ స్వరూపాన్ని బయటపెట్టాడు. రియాన్ష్ తల్లిని శారీరకంగా, మానసికంగా తీవ్రంగా హింసించడం మొదలుపెట్టాడు. ఆమెను రహస్యంగా వీడియోలు తీసి, వాటితో బ్లాక్‌మెయిల్ చేస్తూ ఆస్తులను తన పేరు మీద రాయించుకున్నాడు. బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైన ఫోన్ నంబర్లను మార్చేసి, ఆర్థికంగా వారిని పూర్తిగా నిర్వీర్యం చేశాడు. "నువ్వు ఎవరికైనా చెబితే, నీ కొడుకు రియాన్ష్‌ను ఉగ్రవాదులకు అమ్మివేస్తాను. నాకు అంతటా సంబంధాలున్నాయి" అని బెదిరించడంతో ఆ తల్లి బిడ్డ ప్రాణాల కోసం అన్నింటినీ సహించింది. ఫోన్‌కు ట్రాకింగ్ యాప్‌లు పెట్టి, 24 గంటలూ నిఘా నీడలో బంధించాడు.అన్నింటినీ వదులుకోవడానికి సిద్ధపడిన ఆ తల్లిని, సాదిక్ చివరిగా ఒక ఘోరమైన షరతు విధించాడు. "నువ్వు హిందూ మతాన్ని వదిలి ఇస్లాం స్వీకరించాలి. మతం మారితేనే నిన్ను, నీ కొడుకును వదిలిపెడతా" అని ఒత్తిడి చేశాడు. చిన్నప్పటి నుంచి దైవభక్తి, సంప్రదాయాలతో పెరిగిన ఆమె, ఆస్తులు, బంధాలు అన్నింటినీ వదులుకున్నా, తన ధర్మాన్ని, నమ్మకాన్ని వదులుకోవడానికి సిద్ధపడలేదు. ఈ క్రమంలోనే, తన కొడుకును ఉగ్రవాదిగా మార్చేస్తాడేమోనన్న భయంతో, తన ధర్మాన్ని కాపాడుకోవడం కోసం, కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవాలని ఆ తల్లి కఠిన నిర్ణయం తీసుకుంది.ఆత్మహత్యకు ముందు రోజు, కుటుంబ సభ్యులంతా కారులో నాలుగు గంటల పాటు మౌనంగా ప్రయాణించారు. సాదిక్ తమను ట్రాక్ చేస్తున్నాడేమోనన్న భయంతో ఒక్క మాట కూడా మాట్లాడుకోలేదు. వారధి వద్దకు చేరుకున్నాక, మొదట తల్లి, కుమారుడు రియాన్ష్ నీటిలోకి దూకారు. ఆ తర్వాత కాసేపటికి తాత, అమ్మమ్మ కూడా దూకారు. ఈత వచ్చిన రియాన్ష్ 40 నిమిషాల పాటు నీటిలో పోరాడుతుండగా, మత్స్యకారుల బోటు వచ్చి అతన్ని కాపాడింది. నీటిలో కొట్టుకుపోతూ కూడా, "అమ్మా, నువ్వు బతికి నీ స్నేహితుల దగ్గరికెళ్లిపో. వాడి కంట పడకు. నా కళ్ల ముందే నువ్వు చావడం నేను చూడలేను" అని రియాన్ష్ తన తల్లితో చెప్పిన చివరి మాటలు అక్కడి వారిని కంటతడి పెట్టించాయి.
ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ డిమాండ్లు, ప్రభుత్వానికి విజ్ఞప్తి
ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "పెహల్గామ్‌లో 26 మందిని చంపిన ఉగ్రవాదుల గురించి దేశం మొత్తం మాట్లాడుకుంది. ఇక్కడ ఒక్కడే నలుగురిని చంపాడు. వాళ్లకంటే పెద్ద టెర్రరిస్ట్ వీడు. ఇలాంటి వాడిని ఉరితీయాలి" అని ఉద్వేగంగా అన్నారు. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని, నిందితుడి వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను, ఢిల్లీ సంబంధాలను, అతని ద్వారా మోసపోయిన ఇతర బాధితుల వివరాలను వెలికితీయాలని కోరారు. ఇది సాధారణ ఘటన కాదని, పిల్లల ద్వారా కుటుంబాల్లోకి ప్రవేశించి, తల్లులను లోబరుచుకుని, బ్లాక్‌మెయిల్ చేసి మత మార్పిడులకు పాల్పడే ఒక "కొత్త రకం లవ్ జిహాద్" అని ఆయన అభివర్ణించారు.జిల్లా కలెక్టర్‌ను కలిసి, సాదిక్ కబ్జా చేసిన ఆస్తులన్నింటినీ తిరిగి రియాన్ష్ పేరు మీదకు మార్చాలని,



తండ్రికి ప్రభుత్వం నుంచి రావలసిన బిల్లులను బాలుడికి అందజేయాలని, అతని చదువు, భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. బాలుడికి భరోసా ఇస్తూ, "నీకు నేనున్నాను, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, మొత్తం ప్రభుత్వం, మీడియా నీ వెంటే ఉన్నాయి. భయపడకు" అని ధైర్యం చెప్పారు.నిందితుడి తరఫున ఏ న్యాయవాది వాదించవద్దని కాకినాడ బార్ అసోసియేషన్‌కు కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. సనాతన ధర్మాన్ని కాపాడకపోతే ఇలాంటి దుర్మార్గులు చెలరేగిపోతారని, అందుకే పవన్ కల్యాణ్ మొదటి నుంచి దీని ప్రాముఖ్యతను చెబుతున్నారని గుర్తుచేశారు. ఈ దారుణ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులకు కఠిన శిక్ష పడే వరకు పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ‘టాక్సిక్‘ దర్శకురాలు ఎమోషనల్.. యశ్ నన్ను నమ్మాడు!

రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటిస్తున్న ‘టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్‘ సినిమాతో రేపు (ఆగస్టు 26) ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్, తన తండ్రి తనకు ఇచ్చిన ఒక అమూల్యమైన సలహాను గుర్తుచేసుకున్నారు. చెన్నైలో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ, తన సినీ ప్రయాణంలో ఎదురైన అనుభవాలను, హీరో యశ్ తనపై ఉంచిన నమ్మకాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.తన ప్రసంగాన్ని మొదలుపెడుతూ, “నేను నాలుగన్నరేళ్ల వయసులో సినిమా రంగంలోకి వచ్చాను. అక్కడి నుంచి ఇక్కడి వరకు నా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటున్నాను. నేను స్కూల్లో చాలా యావరేజ్ స్టూడెంట్‌ని. అన్నింటిలోనూ ఫెయిల్ అయ్యేదాన్ని. నన్ను ఎవరూ ఏ ఆటకూ ఎంచుకునేవారు కాదు. ఒకరకంగా నేను పూర్తిగా విఫలమయ్యాననే చెప్పాలి“ అని గీతూ తెలిపారు. ఆ సమయంలో తన తండ్రి చెప్పిన మాటలు తనలో నిలిచిపోయాయని అన్నారు. “‘నువ్వు ఏం చేయాలనుకుంటున్నావు? అన్నీ ఫెయిల్ అవుతున్నావు కదా, ఏమవ్వాలనుకుంటున్నావు?‘ అని నాన్న అడిగారు. దానికి నేను ‘బేకర్‘ అవుతానని చెప్పాను. అప్పుడు ఆయన, ‘అయితే సరే, ఆ పట్టణంలో నువ్వే అత్యుత్తమ బేకర్‌గా నిలవాలి‘ అని చెప్పారు. ఆ మాట నా మదిలో నాటుకుపోయింది“ అని ఆమె వివరించారు.ఆ సలహా వల్లే తాను ఏ పని చేసినా, ఎక్కడికి వెళ్లినా గుర్రానికి గంతలు కట్టినట్లుగా కేవలం తన లక్ష్యంపైనే దృష్టి పెట్టానని గీతూ పేర్కొన్నారు. “చుట్టూ ఉన్న శబ్దాలను పట్టించుకోలేదు. నన్ను ఎవరూ నిరుత్సాహపరచకుండా చూసుకున్నాను. నేను నా గమ్యాన్ని చేరాల్సిందే అని అనుకున్నాను“ అని అన్నారు. ఇదే వేదికపై, తనను ఎవరూ నమ్మని రోజుల్లో హీరో యశ్ తనపై నమ్మకం ఉంచారని చెబుతూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.“ఈ రోజు నేను ఒకటి చెప్పగలను. నా చిన్నప్పటి నుంచి ఇప్పటి వరకు నా ప్రయాణంలో, ప్రపంచంలో అందరికంటే యశ్ నన్ను నమ్మారు. నా కృతజ్ఞతను



మాటల్లో చెప్పలేను. ఎందుకంటే అది ఒక ప్రతిధ్వని లాంటిది. ఒకరు నమ్మకంతో చప్పట్లు కొడితే, ఆ చప్పట్లను ప్రపంచం అనుసరిస్తుంది. ఆయన నన్ను నమ్మిన తర్వాతే, అందరూ నమ్మడం మొదలుపెట్టారు. అది ఒక గొలుసుకట్టు ప్రతిచర్యలా మారింది. ఆ మొదటి స్వరాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను“ అని గీతూ మోహన్‌దాస్ ఉద్వేగంగా తన ప్రసంగాన్ని ముగించారు.

# స్టన్నింగ్ లుక్.. క్రేజీ ఫోజ్.. టాక్సిక్ బ్యూటీ గ్లామర్ కి ఫ్యాన్స్ ఫిదా!





గ్లామర్ కి సరికొత్త నిర్వచనం చూపిస్తూ.. ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ బాలీవుడ్ డ్యూటీ కియారా అద్వానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందంతో అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఈమె లేటెస్ట్ గ్లామర్ బ్యూటీగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తోంది కియారా అద్వానీ. గ్లామర్ లుక్ లో కియారా అద్వానీ.. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. స్టన్నింగ్ లుక్ లో క్రేజీ ఫోజులతో కుర్రకారు గుండెల్లో గుణపాలు దించేసింది. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త అనుభూతిని కలిగించింది. కియారా ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మాస్కోకి చెందిన సే నో మోర్ లేబోల్ నుండి చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఐవరీ కోఆర్డ్ ఎన్సెంబుల్ డ్రెస్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఆకట్టుకుంటున్న లేటెస్ట్ అవుట్ ఫిట్.. పెప్లమ్ ప్రిల్స్ తో నడుమ భాగంలో డిజైన్ చేసిన ఈ టాప్ భుజాల నుండీ కార్సెట్ జారుతున్నట్టు డిజైన్ చేసిన ఈ టాప్ చాలా ట్రెండీగా నిలిచింది. ఇక దీనికి కాంబినేషన్లో బాటమ్ గా అదే ఐవరీ కలర్ తో మ్యాక్సీ స్కర్ట్ డిజైన్ చేశారు. పైగా ఒక సైడ్ కి డీప్ కట్ తో డిజైన్ చేసిన ఈ స్కర్ట్ సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ గా నిలిచింది. మొత్తానికైతే ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఈమె లుక్ మరింత అందంగా మారింది. కియారా అద్వానీ ప్రస్తుతం ప్రముఖ లేడీ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో టాక్సిక్ అనే సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఆగస్టు 8న బెంగళూరు వేదికగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కియారా అద్వానీ తన లేటెస్ట్ లుక్ తో అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది.. ఇకపోతే టాక్సిక్ మూవీ నుండి ట్రైలర్ రిలీజ్ చేయగా.. ప్రస్తుతం ఆడియన్స్ నుంచి విపరీతమైన ఆదరణ సొంతం చేసుకుంటోంది. ఇందులో కియారా నదియా అనే పాత్ర పోషిస్తుండగా.. పైగా ఈ పాత్ర కోసం రూ.10 నుండి రూ.15 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాతో కియారా అద్వానీ ఖాతాలో బ్లాక్ బస్టర్ చేరడం ఖాయం అనే కామెంట్ వినిపిస్తూ ఉండడం గమనార్హం. కియారా అద్వానీ తెలుగు చిత్రాలు.. మహేష్ బాబు హీరోగా నటించిన భరత్ అనే నేను చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైన కియారా. ఆ తర్వాత వినయ విధేయ రామ సినిమాతో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. ఆ తర్వాత గత ఏడాది మళ్లీ రాంచరణ్ తో గేమ్ చేంజర్ సినిమా చేసింది కానీ ఇది కూడా డిజాస్టర్ గానే నిలిచింది.

# తెలుగులోకి మమితా బైజు మలయాళ హిట్ మూవీ!




‘ప్రేమలు‘ సినిమా నుంచి మమితా బైజు తన జోరును కొనసాగిస్తూ వెళుతోంది. ఒక్కొక్కటిగా ఆమె భారీ ప్రాజెక్టులు థియేటర్స్ కి వస్తున్నాయి. ఆమె నటనకు మంచి మార్కులు తెచ్చిపెడుతున్నాయి. అలాంటి మమితా బైజు, రీసెంటుగా మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఆ సినిమా పేరే ‘బెత్లేహం కుటుంబ యూనిట్‘. మలయాళంలో రూపొందిన ఈ సినిమాకి గిరీశ్ దర్శకత్వం వహించాడు. నిర్మాతలలో ఒకరిగా ఫహాద్ ఫాజిల్ వ్యవహరించిన సినిమా ఇది. మలయాళంలో నవీన్ పౌలికి మంచి క్రేజ్ ఉంది. ఆయన ఎంచుకునే కథలు .. పాత్రలు .. సహజమైన ఆయన నటనే అందుకు కారణమని చెప్పాలి. ఓటీటీ సినిమాల కారణంగా ఇతర భాషలలోను ఆయనకి అభిమానులు ఉన్నారు. అలాంటి నివిన్ పౌలి కథానాయకుడిగా నటించిన సినిమా ఇది. ఆయన జోడీగా మమితా బైజు నటించిన ఈ సినిమా, అక్కడి యూత్ ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఆడియన్స్ వైపు నుంచి కూడా ఈ సినిమాకి మంచి మద్దతు లభిస్తోంది. విష్ణు విజయ్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాను, ఈ నెల 21వ తేదీన అక్కడి థియేటర్లలో విడుదల చేశారు. 60 కోట్లకి పైగా వసూళ్లతో ఈ సినిమా అక్కడ తన దూకుడు చూపిస్తోంది. రొమాంటిక్ కామెడీ జోనర్లో నిర్మితమైన ఈ సినిమాను, తెలుగులోనూ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సెప్టెంబర్ 4వ తేదీన ఈ సినిమాను తెలుగులో విడుదల చేయనున్నట్టుగా అధికారిక ప్రకటన చేశారు. మరి ఈ సినిమా ఇక్కడి థియేటర్ల వైపు నుంచి ఏ స్థాయి వసూళ్లను రాబడుతుందనేది చూడాలి.

# కాసర్ల శ్యామ్ ఆశీర్వాదాలు తీసుకుంటున్న అనిరుధ్.. ఫోటో వైరల్



ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, జాతీయ అవార్డు గ్రహీత, సినీ గీత రచయిత కాసర్ల శ్యామ్‌కు అభివాదం చేయగా.. శ్యామ్ అతడికి ఆశీస్సులు అందిస్తున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న ‘ది ప్యారడైజ్‘ చిత్రం కోసం వీరిద్దరూ కలిసి పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా స్టూడియోలో కాసర్ల శ్యామ్ ఆశీస్సులు తీసుకుంటూ అనిరుధ్ సందడి చేశారు.ఈ ఫోటోను చిత్ర నిర్మాణ సంస్థ ఎస్‌-ఎల్‌వి సినిమాస్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. “ఒక చిత్రం వెయ్యి పదాలతో సమానం. కానీ ఇది వెయ్యి మాస్ బీట్స్‌తో సమానం. చుప్త్రవుఖతీఘఎఅంవ రెండో సింగిల్ త్వరలోనే విడుదల. 2026 సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్“ అని క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి.‘దసరా‘ వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మురికివాడల నేపథ్యంలో సాగే ఈ కథాంశంలో, వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ‘జడల్‘ అనే శక్తిమంతమైన పాత్రలో నాని అలరించనున్నారు. ‘బలగం‘ చిత్రానికి జాతీయ పురస్కారం అందుకున్న కాసర్ల శ్యామ్, ఇప్పుడు అనిరుధ్ స్వరకల్పనలో సాహిత్యం అందిస్తుండటంతో ఈ పాటపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీతో పాటు ఇంగ్లీష్, స్పానిష్, బెంగాలీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అంతర్జాతీయంగా ఈ సినిమాను సమర్పించేందుకు హాలీవుడ్ స్టార్ ర్యాన్ రేనాల్డ్స్‌ను సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.







